క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్ప నగేశ్

రామచంద్రాపురం(పటాన్‌చెరు): కాకతీయనగర్‌లో సీసీ రోడ్డు పనులకు సోమవారం కార్పొరేటర్ పుష్ప నగేశ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ నెంబర్ 4లో సీసీ రోడ్డు మంజూరుకు స్థానికులు అనేక మార్లు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. దీంతో ఆమె నిధులను మంజూరు చేయించి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. నిత్యం కాలనీలలో పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సంజీవరెడ్డి, శ్రీపతి రవీందర్, నరేంద్రబాబు, రమేష్, నాయక్‌లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 1997 పదోతరగతి బ్యాచ్ సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఆనాటి మధురానుభూతులను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు వెంకట నరసయ్య, కొమరయ్య, శ్రీరామ్, పూర్వ విద్యార్థులు సురేందర్ రెడ్డి, సుభాన్ రెడ్డి, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రాయికోడ్(అందోల్): అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్ అన్నారు. సింగితం గ్రామంలో సోమవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మమతఅశోక్, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ సిద్దప్ప పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్, తహసీల్దార్ ప్రభులు, సర్పంచ్‌లు మారుతి, విఠల్, తుకారామ్, శంకర్, సంతోష్ పాటిల్, నీరంజన్, కృష్ణ, చంద్రశేఖర్, ప్రశాంత్ పాటిల్, మహరూఫ్, హన్మంత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): పెద్దాపూర్ గ్రామంలో సోమవారం భద్రకాళి సమేత వీరభద్రస్వామి, సమ్మక్క పగడి గిద్దె రాజు వార్ల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర చేనేత సహకార అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్, బీజేపీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేశ్వర్ రావు దేశ్ పాండే పాల్గొని పూజలు నిర్వహించారు. మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీనివాస్, పబ్బతి లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, రైతుబంధు కొండాపూర్ మండల అధ్యక్షుడు పట్లోళ్ల మల్లేశం, నాయకులు మల్లాగౌడ్, యేసు, సామెల్ పాల్గొన్నారు.

ఘనంగా పోచారం మల్లన్న జాతర

పటాన్‌చెరు: పోచారం గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ గూడెం మధుసూదన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ కోదూరి బిక్షపతి, తలారి బిక్షపతి పాల్గొన్నారు.

దుకాణాల అద్దెలను తగ్గించాలని వినతి

జహీరాబాద్: జహీరాబాద్‌లో ఇటీవల ప్రారంభించిన సమీకృత దుకాణాల సముదాయంలో ప్రతిపాదించిన అద్దెలు తగ్గించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ మంత్రి హరీశ్ రావుకు వినతి పత్రం అందజేశారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన సమస్యను మంత్రికి వివరించారు. వేలం పాట ప్రారంభ ధరను తగ్గించేలా చూడాలని మంత్రిని ఆయన కోరారు.

12న స్వామి వివేకానంద జయంతి

సంగారెడ్డి టౌన్: 12న స్వామి వివేకానంద జయంతిని సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియంలో నిర్వహిస్తారని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రామచందర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నత్తనడకన నిర్మాణ పనులు

- అందు బాటులో రాని మైనార్టీ కళాశాల
- అద్దె భవనాల్లోనే కొనసాగుతున్న వైనం

కంది(సంగారెడ్డి): విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నా, అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అలసత్వంతో లక్ష్యం నెరవేరడం లేదు. విద్యాలయాలకు సొంత భవనాలు నిర్మించడం కోసం ప్రభుత్వం కోట్లాదిరూపాయలు మంజూరు చేస్తోంది. నిర్మాణ పనుల జాప్యంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన కందిలో మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలతో పాటు కళాశాల, వసతి గృహం, కామన్ సర్వీస్ సెంటర్, ఉపాధ్యాయుల నివాసగృహ సముదాయం కోసం 2018–2019కి ప్రభుత్వం రూ.20 కోట్లను మంజూరు చేసింది. 4ఎకరాల స్థలాన్ని కూడా కేటాయించింది. ఆ నిధులతో 3అంతస్తుల భవనం నిర్మించేందుకు పనులు మొదలయ్యాయి. కానీ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. దీంతో నిర్మాణ పనులు మాత్రం నాలుగేళ్ళుగా పూర్తి కావడంలేదు. ప్రస్తుతం వీటిలో కామన్ సర్వీస్ సెంటర్ భవనం మాత్రమే పూర్తయింది.



పూర్తికాని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ కళాశాల భవనం

పాఠశాల, కళాశాల భవనాలతో పాటు ఉపాధ్యాయుల గృహసముదాయం పనులు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. నిర్మాణ పనులను 2022లోనే పూర్తిచేసి అందుబాటులోకి తేవాల్సి ఉంది. ఇప్పటికీ నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఇదిలా వుండగా కామన్ సర్వీస్ సెంటర్ నిర్మాణం కోసం అదనంగా నిధులు పెంచారు.

త్వరిత గతిన పనులు పూర్తి చేయిస్తా : టీడబ్ల్యూఐడీసీ డీఈ రాంకుమార్

జిల్లాలో నిర్మాణంలో ఉన్న భవనాల పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కంది భవనం పనులు చివరిదశలో ఉన్నాయి. మిగిలిన పనులు పూర్తి చేయించి భవనాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం.

ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం



జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న డీఎస్పీ బాలాజీ

నారాయణఖేడ్: ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం సాధ్యమౌతుందని డీఎస్పీ బాలాజీ తెలిపారు. సిర్గాపూర్ అయ్యప్ప దీక్షదారులు బుక్‌చేసుకున్న రెండు సూపర్ లగ్జరీ బస్సులను సోమవారం ఖేడ్ ఆర్టీసీ డిపోలో ఆయనతోపాటు గురుస్వామి సంజీవరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ దీక్ష పూర్తిచేసుకున్న స్వాములు శబరిమలైకు క్షేమంగా వెళ్లిరావాలని ఆకాంక్షించారు. సీఐ రామకృష్ణారెడ్డి, డీఎం మల్లేశయ్య, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజరు ప్రవీణ్‌కుమార్, ఏఎంఎఫ్ ధనుంజయ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నందులాల్, పీఆర్వో పాండు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సాయిలు

మోటారు వాహన చట్టాన్ని సవరించాలి

నారాయణఖేడ్: మోటారు వాహనాల చట్టం –2019ను సవరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ బైపాస్‌రోడ్డులోని ఆటోల అడ్డావద్ద సోమవారం వాహనరంగ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. చట్టాన్ని సవరించడంతోపాటు పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలన్నారు. సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, ఖేడ్ డివిజన్ నాయకులు చిరంజీవి, రాజు, సామేల్, రాములు, వెంకటేశ్, మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రెజ్లర్ అభిజిత్ కాట్కేను సత్కరించిన అభిమానులు



రెజ్లర్ అభిజిత్ కాట్కేను జహీరాబాద్‌లో శాలువా కప్పి సత్కరిస్తున్న దృశ్యం

జహీరాబాద్: హైదరాబాద్ నుంచి పూణె వెళుతున్న రెజ్లర్ అభిజిత్ కాట్కేను సోమవారం అభిమానులు జహీరాబాద్‌లో సత్కరించారు. హింద్ కేసరి జాతీయ సీనియర్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో పురుషుల విభాగంలో మహారాష్ట్ర రెజ్లర్ అభిజిత్ కాట్కే ఛాంపియన్‌గా నిలిచాడు. హైదరాబాద్‌నుంచి పూణెకు వెళుతున్న అభిజిత్ కాట్కే జహీరాబాద్‌లో కొద్దిసేపు ఆగారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన అభిమానులు, బీఆర్ఎస్ నాయకులు ముత్యాల చందు, జగ్గుగౌడ్, అరుణ్, విజయ్, రాచన్న శాలువా కప్పి సత్కరించారు.

త్యాగరాయ గానసభలో పేట చిన్నారి నృత్య ప్రదర్శన

సదాశివపేట(సంగారెడ్డి): చిక్కడపల్లి త్యాగరాయగానసభలో ఆదివారం జాతీయ నృత్య మహోత్సవ పోటీల్లో సదాశివపేట పట్టణం సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ విద్యార్థిని మేకల సహస్రరెడ్డి కృష్ణుడి పాత్రలో నృత్యం చేశారు. ఈ ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిన సహస్ర రెడ్డికి మల్కాజ్‌గిరి న్యాయమూర్తి మధుసూదన్ మెమొంటోను అందజేశారు.

'కులం పేరుతో దూషించడం తగదు'

కొండాపూర్(సంగారెడ్డి): దళిత ఉపాధ్యాయుడిని కులం పేరుతో దూషించడం తగదని, వారిని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డిలోని అంబేడ్కర్ భవన్‌లో ప్రజా సంఘాల నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టి అవమానించిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సమావేశంలో సామాజిక నాయకులు అనంతయ్య, నాగయ్య కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం, సాహసం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పారం ప్రకాష్,



సమావేశంలో అభివాదం చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాశిపాక ఇమ్మయ్య, దుర్గయ్య, సామాజిక సంఘాల నాయకులు వేణు, బస్వరాజ్, పోతురాజు పవన్, సురేష్, ప్రవీణ్, భానుతేజ, రాజు, ఎర్రదాస్, అనిల్ పాల్గొన్నారు.

అల్విన్ కాలనీలో జాతర

పటాన్‌చెరు: అల్విన్ కాలనీలో భ్రమరాంబ కేతకీ రేణుక ఎల్లమ్మ సమేత మల్లికార్జున స్వామి జాతర ఘనంగా నిర్వహిస్తున్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు నరసింహా రెడ్డి, ఆలయ కమిటీ చైర్మెన్ మల్లేష్, మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపీటీసీ నాగమణి, మాజీ వార్డ్ సభ్యులు భాగ్యలక్ష్మీ, వెంకటమ్మ, మరియు మొగులమ్మ, రెహమాన్, సంతోష్, పాండు పాల్గొన్నారు.



పూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్‌గౌడ్

పుల్‌కల్‌లో 'ప్రేమ విమానం' షూటింగ్

పుల్‌కల్(అందోల్): పుల్‌కల్‌లో సోమవారం సినిమా సందడి మొదలైంది. సంతోష్ కాటా దర్శకత్వంలో ప్రేమవిమానం సినిమా షూటింగ్ జరిగింది. స్థానికంగా ఓ రైస్‌మిల్లులో గ్రామ పరిసర ప్రాంతాల్లో సన్నివేశాలను చిత్రీకరించారు. జబర్దస్త్ ఫేం అనసూయపై కొన్ని సన్నివేశాలరు చిత్రీకరించారు.



పుల్‌కల్‌లో ప్రేమ విమానం సినిమా షూటింగ్ దృశ్యం

సంక్షిప్త వార్తలు

◆ **ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు 13వరకు గడువు**

నారాయణఖేడ్: ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు 13వరకు గడువు ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్ తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్‌ఈసీ గ్రూపులకు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

◆ **నేడు కంటి వెలుగుపై సమావేశం**

కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ మండల పరిషత్తులో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు కంటి వెలుగుపై సమావేశం నిర్వహిస్తారని ఎంపీడీఓ సుజాత సోమవారం పేర్కొన్నారు.

◆ **రామలింగేశ్వర ఆలయంలో పూజలు**

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): నందికంది గ్రామంలో అతిపురాతనమైన రామలింగేశ్వర ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో శివుడిని దర్శించుకున్నారు.

◆ **51 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం 51 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందరికీ నెగెటివ్ వచ్చినట్లు టెస్టుల నిర్వాహకులు మనోహర్ తెలిపారు. ఆర్టీపీసీఆర్ టెస్టులు 48 మందికి నిర్వహించినట్లు పేర్కొన్నారు.

◆ **ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు**

జిన్నారం(పటాన్‌చెరు): గడ్డపోతారం గ్రామంలోని అంజనేయ స్వామి దేవాలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు శబరి మలకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రకాశ్‌చారి, గురుస్వాములు శ్రీనివాస్‌చారి, మాణిక్యం, శంకర్ పాల్గొన్నారు.

◆ **13న సర్వధర్మ సమ్మేళనం**

నారాయణఖేడ్: ఖేడ్ మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ శివరావుషెట్కార్ 27వ వర్ధంతిని 13న నారాయణఖేడ్‌లో నిర్వహించనున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ తెలిపారు. కర్ణాటకలోని భాల్కి హీరేమఠం పీఠాధిపతి బసవలింగపట్టదేవరు అధ్యక్షతన కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు.

◆ **రైతు సమస్యల పరిష్కారానికి కృషి**

నారాయణఖేడ్: భూసంబంధిత సమస్యలు తెలుసుకుని, రైతుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఖేడ్ తహసీల్దార్ మురళీధర్ తెలిపారు. మండలంలోని బంద్రాన్‌పల్లి పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. అక్కడి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. భూసంబంధిత సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. గ్రామసభలో ఆర్‌ఐ మాధవరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

◆ **'చిగురు' పోటీల్లో విద్యార్థుల ప్రతిభ**

జిన్నారం(పటాన్‌చెరు): హైదరాబాద్‌లోని యూత్ ఫర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో 'చిగురు' పోటీలను నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 30మంది ఉత్తమ ప్రతిభ కనబర్చారు. విద్యార్థులకు సోమవారం ప్రశంసా పత్రాలను అందించారు. హెచ్‌ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

◆ **'నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి'**

రాయికోడ్(అందోల్): తొమ్మిదో విడత హరిత హారం ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎంపీడీఓ వెంకటేశం తెలిపారు. మండలంలోని రాయిపల్లి, నాగన్‌పల్లి, జౌనంగనగర్, హస్నాబాద్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను టెక్నికల్ అసిస్టెంట్ మురళీతో కలిసి సోమవారం పరిశీలించారు. మొక్కల పెంపకం కోసం చేసిన బ్యాగ్ ఫిల్లింగ్ పరిశీలించారు. లక్ష్యం మేర మొక్కలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంపై పంచాయతీ కార్యదర్శి సుప్రియ, కూలీలు పాల్గొన్నారు.

◆ **మున్సిపల్ కార్యాలయం వద్ద సీపీఐ నిరసన**

జహీరాబాద్ టౌన్: మున్సిపల్ అధికారులు ఇళ్ల మ్యూటేషన్, అస్సెస్‌మెంట్‌లు చేయడంలేదని ఆరోపిస్తూ సీపీఐ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి నర్సింలు మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు దాడులు చేసినప్పటి నుంచి ఇళ్ల మ్యూటేషన్, అస్సెస్‌మెంట్‌లు చేయడం లేదన్నారు. ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఇళ్ల మ్యూటేషన్, అస్సెస్‌మెంట్‌లు పోస్టింగ్‌లు ప్రారంభించాలని ఆయన కోరారు.

◆ **జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

నారాయణఖేడ్: జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో సోమవారం సమావేశమయ్యారు. జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమం కోసం ఎమ్మెల్యేతో మాట్లాడారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నారాయణఖేడ్: ఈ నెల 18నుంచి ప్రభుత్వం నిర్వహించనున్న కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. నారాయణఖేడ్ మున్సిపాల్ కార్యాలయంలో సోమవారం కంటివెలుగుపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదేశంలోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదన్నారు. అందరికీ చూపు బాగుండాలనే ఉద్దేశంతో ముఖ్యంగా పేదలకు భారం కాకూడదని నిర్వహిస్తున్నారన్నారు. కంటి పరీక్షల అనంతరం కళ్లద్దాలు, మందులు, శస్త్రచికిత్సలను ఉచితంగా నిర్వహిస్తారని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కమిషనరు మల్లారెడ్డి, వైద్యాధికారి డా.రాజేశ్వర్ పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 100 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.35.10లక్షలకు చెక్కులతోపాటు, కల్యాణలక్ష్మి 25మందికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం చారి, కృష్ణమూర్తి చారి, అశోక్‌చారి, రవీంద్రాచారి, రమేష్‌చారి, విఠల్‌చారి, వెంకటేశంచారి పాల్గొన్నారు.

కంటి వెలుగు విజయవంతం చేయాలి

ఝరాసంగం(జహీరాబాద్): కంటి వెలుగు విజయవంతం చేయాలని ఏపీడీ మండల ప్రత్యేక అధికారి జయదేవ్ సూచించారు. ఝరాసంగం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 18 నుంచి జూన్ 14 వరకు 100 రోజులపాటు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సుజాత, మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య, సూపరింటిండెంట్ మారుతి విఠోబా, ఏపీఎం బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్: కంటి వెలుగుపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శంకర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు జహీరాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తారన్నారు. ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు హాజరవుతున్నట్లు తెలిపారు.

గ్రామ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి

హత్నూర(సంగారెడ్డి): దౌల్తాబాద్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను కలిశారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మన ఊరు మనబడి ద్వారా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.కోటి 20 లక్షలు మంజూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షుడు వావిలాల నర్సింలు, జెడ్పీటీసీ ఆంజనేయులు, పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, సర్పంచ్ కొన్యాల వెంకటేశం, ఎంపీటీసీ వీరేశం, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, కోపరేటివ్ సొసైటీ డైరెక్టర్ దుర్గమ్మ గౌడ్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు హకీం, అజ్మత్ హలీ, చంద్రం గౌడ్, రాజేష్, అజిష్, ఫరీద్, సోహెల్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మదన్ రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు

నిధుల్లేక ఇబ్బందులు పడుతున్నాం

సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి వినతి



రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): గ్రామపంచాయతీలకు నిధులు లేకపోవడంతో సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని, జీపీలకు నిధులు కేటాయించేలా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, సోలక్‌పల్లి సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సర్పంచ్‌ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ సోమవారం చేపట్టిన ధర్నాలో సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. సమస్యలను పరిష్కరించాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం జిన్నారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌ల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్రైస్తవుల అభివృద్ధికి కృషి

కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రైస్తవుల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ లో నియోజకవర్గ క్రిస్టియన్, పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పండుగలను ప్రభుత్వం కులమతాలకతీతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. క్రిస్మస్, బతుకమ్మ, రంజాన్‌లకు ప్రభుత్వం పేదలకు నూతన వస్త్రాలను అందిస్తుందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రజా సంక్షేమమే లక్ష్యమని ఎమ్మెల్యే కె. మాణిక్‌రావు అన్నారు. సోమవారం ముంగి క్రాస్‌రోడ్డు వద్ద ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో 119 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఆర్డీఓ రమేష్‌బాబు, ఎంపీపీ అంజమ్మ, ప్రజా ప్రతినిధులు గౌసొద్దీన్, రవీందర్, పెంటారెడ్డి, భాస్కర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

'ఆదాయ, వ్యయాల వివరాలు తెలియజేయాలని వినతి'

వట్‌పల్లి(అందోల్): 21 గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నుంచి విడుదలైన నిధులు, అభివృద్ధి పనులకు ఖర్చు చేసిన వివరాలను తెలియజేయాలని సోమవారం కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌జ్యోషి ఆధ్వర్యంలో ఎంపీడీఓ జగదీశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018 నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె ప్రగతి ద్వారా విడుదలైన నిధులు, ఖర్చులు, క్రీడా ప్రాంగణాలకు సంబంధించిన వివరాలు తెలియజేయాలన్నారు. మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ విఠల్, నాయకులు కమార్ రావు, వెంకట్‌రావు పాల్గొన్నారు.

దాడి చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): నిజాంబాద్ జిల్లా కోటగిరి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిపై దౌర్జన్యంతో మూక దాడి చేసిన సంఘ్ పరివార్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఐబి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు లక్ష్మారెడ్డి, సాయిలు, రామచందర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తూ పాఠశాలలో పనిచేస్తున్న మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుడిని అవమానించారన్నారు. బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇతరులకు ప్రవేశం లేకుండా విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పి. శ్రీనివాసరావు, మల్లికార్జున్, సంజీవయ్య, విజయానంద్, సుదర్శన్, చందర్ రాథోడ్, రవీందర్, సోమశేఖర్, రాజు, దేవేందర్, ఈశ్వర్, సింహాచలం, జగన్మోహన్, సుచరిత, ప్రగతి, జ్యోతి, పి. కిషన్, సిద్దేశ్వర్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.



ఐబీ వద్ద నిరసన చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు